
1-9-1961
విశ్వశాంతి పిక్చ
సమర్పించు
VISHVA SANTHI PICTURES
MADRAS-17
విప్లవ స్త్రీ
RamDas.K

# "విప్లవ స్త్రీ"

—: కథా సంగ్రహం :—

కొండవీటి అడవి ప్రాంతాలలో కొండవీటి సింహమనే పేరుతో ముసుగు వేషములో నివసిస్తున్న రామేశం హత్య చేయబడ్డాడని తెలిసిన పిదప ఆ వూరి జమీందారు ముద్దుకృష్ణభూపతి ఆ హత్య చేసినవాడెవడో తెలుసుకొని వాడిని సర్వనాశనం చేయాలని, ఆ దుర్మార్గుడు బ్రతికివుండ డానికి వీలులేదని అంతులేని కోపంతో ఆవేశంతో రుద్రరూపం దాల్చాడు. ప్రక్కనే వున్న పట్టపురాణి ఆముదాదేవి ఆ హత్య తానే చేయించినట్లు, భైరవుడు చేసినట్టు చాలా నేర్పుగా వివరించడంతో అంత రుద్రరూపం దాల్చిన ముద్దుకృష్ణభూపతి ముగ్ధుడయి సద్దు చేయకుండా ఆ వలపులరాణి ఆముదా దేవిని దగ్గరకు చేర్చుకుంటాడు.

తుపాకి గుండ్లకు గురిఅయి మరణశయ్యపైనున్న రామేశానికి ఆ యింటి యిల్లాలు గుణవతి, ఆమె కుమార్తె రత్నాదేవి ఎన్నో ఉపచర్యలు చేస్తారు. చివరి ఘడియలలో తన లక్ష్యం నెరవేరకుండానే కన్నుమూయ వలసి వచ్చిందని ఆయన పడే బాధ, ఆవేదన, ఆందోళన చూచి "అదేమిటో చెప్పండి తాతా నేను నెరవేరుస్తా" నని శపథం చేసింది ఆ 18 సంవత్సరాల బాలకుసుమ రత్నం. తన లక్ష్యం ఏమిటో చెప్పి ఆ లక్ష్య సాధనకు తను స్త్రీగా తిరుగకూడదని, ఆడదానికి అందమే ప్రతిబంధకం గనుక మారువేషం ధరించి పురుషుడుగా మసలుకొమ్మని హెచ్చరించి కన్నుమూశాడు తాత రామేశం. కత్తిసాములు, కర్రగరిడీలు, నేర్చివున్న ఆ రత్నం ఆ రోజు మొదలు నల్లని ముసుగు వేషంతో "సీజరు" "దేశింగు" అనే పేర్లుగల కుక్క, గుర్రాలను తోడుగా తీసుకొని, తల్లిదీవెన లందుకొని బయలుదేరింది, కొండవీటి సింహమనే పేరుతో.

సంగీత సాహిత్య సల్లాపాలనంతరం తన మందిరానికి వేంచేసిన జమీందారు కొండవీటి సింహాన్ని చూసి హడలిపోయాడు. బెదరిపోయాడు. "నిన్న హత్యచేసామన్నారు నీవింకా చావలేదా ?" అని ప్రశ్నించాడు. లక్ష్యవాదులకు చావు లేదని తన లక్ష్యం నెరవేరేవరకు నిద్రపోరని గద్దించి తన నిజమైన భార్యాబిడ్డలను ఎక్కడున్నా వెతికించి దగ్గరకు చేర్చుకొని వారితో కాపురం చేయమని, అప్రస్తుత అగ్నాయికి ఆముదాదేవిని వదలిపెట్టి తన జీవితాన్ని సరయిన మార్గాన పెట్టుకోమని హెచ్చరించింది

ముసుగు వేషంలోవున్న రత్నం. తన పాత జీవిత ప్రసక్తిలో తలదూర్చ వద్దని పదేపదే హెచ్చరించాడు. పట్టి బంధించి ఖయిదు చేయమన్నాడు. వందలసంఖ్యలో వున్న అందరి సైనికుల బారినుండి తప్పించుకున్నాడు కొండవీటి సింహం. వెంటాడిన దివాన్ రాజశేఖర్ ఆపదకు గురిఅయి కొండ లోయలలో పడిపోగా యెవర్ని వెంబడిస్తున్నాడో ఆ ముసుగుమనిషే ఆ వీరుడ్ని కాపాడమని పైకిలాగమని సీజరు, దేశింగులకు సైగచేస్తాడు. ఆ ఆపదనుండి కాపాడబడిన ఆ వీరుడు ముసుగు మనిషి యొక్క లక్ష్యాన్ని తెలుసుకున్నవాడై యికపై తన కార్యనిర్వహణలో తానూ భాగస్వామిగా వుంటానని మాటయిస్తాడు. కనురెప్పపాటులో తిరిగివస్తానని చెప్పి పోయిన ముసుగు మనిషి (రత్నం) తన మామూలు దుస్తులలో పాట పాడుకుంటూ ప్రవేశిస్తుంది. ఎంతకాదన్నా యువతీ యువతులు - యీడూ జోడు.. ఒకరిపై ఒకరికి మోజు. కాని ఒకరికొకరు క్రొత్త - ఆ ముసుగు మనిషే ఈ వయ్యారి అని తెలుస్తే ఏమిజరిగేదో కాని దబాయించి వుడాయించింది పిల్ల. వారి సంభాషణలన్నీ చాటుగా విన్న ఒక సైనికుడు 'దివాన్ ఎవరో పిల్లతో అడవిలో మాట్లాడుతున్నాడని చెప్పగా ఉద్యోగ ధర్మాన్ని మరచి వయ్యారితో కులుకుతున్నాడా అని మండిపడే సమయానికి దివానే మందిరానికి వచ్చేస్తాడు. అముదా - దివానులకు మధ్య జరిగిన సంభాషణ, సంఘర్షణలు దివాన్‌పై జమీందారు చెయ్యి చేసుకోవలసిన స్థితికి వెళ్ళింది. పట్టి బంధించారు. విషయాలన్నీ విన్న దేశింగ్ పరవళ్ళు తొక్కుకొంటూ పోయి రత్నాన్ని తీసుకువచ్చింది. ముసుగు వేషంలోవున్న రత్నం, సీజరు, దేశింగులు కలసి దివాన్ని విడిపించి తీసుకుపోతారు. ముసుగులోవున్న తన ముఖాన్ని చూడాలని ఆశగా వుందని కోరుతున్న దివాన్‌తో సమయం రానివ్వమంది రత్నం.

అడవిలో దివాన్‌తో మాట్లాడిన పిల్ల ఎవరో పట్టితీసుకొస్తే, దివాన్ సంగతి తేలిసిపోతుంది, గుట్టూ బట్టబయలవుతుంది అంది అముద. ఆమె ఆదేశానుసారం తల్లీ బిడ్డలను వేరుజేసి, అంతఃపుర మందిరానికి పట్టి తీసుకొచ్చారు సైనికులు రత్నాన్ని. రత్నాన్ని తీసుకుపోయిన సంగతి సీజరు దివాన్‌కు తెలియపర్చి గుహకు తీసుకుపోయి ఆ నల్లని దుస్తులన్నీ అందించి ఖడ్గాన్ని చేతికిచ్చినమీదట కొండవీటి సింహం యొక్క ఉనికి యిదేనని గ్రహించాడు దివాన్. సీజరుతో పాటు బయలుదేరాడు.

తెలియని విధంగా అముదా జమీందారుల అవినాభావ సంబంధాన్ని మాయకపు మాటలతో బహిరంగంచేసిన రత్నాన్ని పట్టుకొని బంధిం

చండి, తప్పించడానికి ఎవరు వస్తారో చూద్దాం అంటుండగానే చూడండి యెవరువస్తారో అంటూ రివాల్వరు చూపించి రత్నాన్ని తీసుకుపోయాడు దివాన్ ముసుగువేసుకొని వుండి.

ముసుగు వేషంలో వున్నది దివాన్ అని తెలియక మరో ముసుగు మనిషి ఎవరా అని భయంగా వుంటూ మాటలుచెప్పి తప్పించుకుందా మనుకుంటూవుండగా తల్లి గుణవతి కలుసుకుంటుంది. ఆ ముసుగుమనిషి తప్పించాడని విని సంతోషిస్తుంది. వాడు మంచివాడుకాదని దోపిడిగాడనీ రత్నం తల్లికి చెబుతుంది. ఆ విషయాలన్నీ తర్వాత చెబుతానని వెళ్ళి పోతాడు దివాన్. తల్లీకూతుళ్ళు మరో ముసుగు మనిషి దాపురించాడేమిటా అనుకున్నారు. ఒకవేళ వారిదుస్తులే యెవరయినా దొంగిలించి ఆ వేషంలో వచ్చి వుంటారనుకొని గుహకు పోతారు. అప్పటికే ఆ దుస్తులన్నీ ఎక్కడివక్కడ పెట్టి చాటుగా దాగివున్న దివాన్ వారి సంభాషణల ధోరణిబట్టి ఈమెయే కొండవీటి సింహమనే పేరుతో తిరుగుతున్న ముసుగు మనిషి అని నిర్ణయానికి వస్తాడు అమాయకపు పిల్ల తన గుట్టును దివాన్ తెలుసుకున్న సంగతి తెలియక తాను ముసుగు వేషంలో దివాన్ని కలుసుకున్నప్పుడు అదిరించి బెదిరించిందిగాని దివాన్ మాటలు తీరును గ్రహించి తప్పించుకు పోతుండగా పట్టి బలవంతాన ముసుగుతీస్తాడు. సిగ్గుపడింది. ముఖాన్ని చేతులతో కప్పుకుంది. యింకా ఆ యువతీయువకుల సంతోషం పట్టలేం. ఆటలు, పాటలు ఒకర్నొదలి ఒకరుండలేరు. ఎంతకాలమని దాగుతుంది. వారి చిలిపిచేష్టలు గుణవతి కంటపడ్డాయి. కళ్ళెర్ర జేసింది. తాను తలంచింది ఒకటి జరిగేది మరొకటి తగుదునమ్మాయని తాతకు శపథంచేసిందే తప్పు. ముగించలేని కార్యానికి ముసుగు ధరించడం అంతకంటే తప్పు. ఎన్నన్నా ఏంలాభం? వయసుపిల్ల. ఆనాడు ఆ వేళంలో శపథం చేసింది. ఈనాడు వేదనతో (బాధపడుతోంది తికమకలవుతోంది. అటు తాతకుచేసిన శపథం, ఇటు దివాన్ తన మనస్సున కలిగించిన కలవరం—దానికి అడ్డుగా నిలచిన తల్లి- తన లక్ష్యం ఏమిటి? తన నిర్ణయం ఏమిటి? తాను తలపెట్టిన ఈ విప్లవం ఏవిధంగా ముగించాలి?

నిజమైన జమీందారిణి ఎవరు? ఆమె జమీందారుకు దూరం కావటానికి గల కారణాలేమిటి? రత్నం రాజవీరుల ప్రణయగాథ ఏమవుతుంది? నడమంత్రపు జమీందారిణి అముదాదేవి, ఆమె అనుచరులు ఏమౌతారు? జమీందారు తన నిజమైన భార్యను పొందగలడా?

యింకా ఎన్నెన్నో విషయాలు మా వెండితెరపై చూచి ఆనందించండి.

# ★ పాటలు ★

—o—

ఇందలి పాటలన్నియూ "సముద్రాల - జూనియర్" గారిచే రచించబడినవి.

పాట 1 — పాడినవారు : పి. సుశీల

నిజము కనేదెవరే - లోకం అవనీ
తెలిసిన ఉర్విలో వెనుక్రీ యయే ॥నిజము॥
సంపద లెన్నున్నా తలపులు దొరయైన
నిజమే లే హృదయం లేని యువలోకం॥
వలచు జాతిమల్లె వదలి ద్రోచి తంటు
పడుగు కాగితపు మాలకై
పై తళుకు చిల్కు తుల్కు బాలకై
మగువల మది దీపి తనముల పాజ్లేసి
పతిచేసె గతిమాలు మాయల మాలోకం॥

పాట 2 — పాడినవారు : ఎస్. జానకి

కన్నార యిదివరకూ కానని బాటలలో
పూలు నడవని ఈ వేళలలో ॥కన్నార॥
ఏకేవాడా ఏలా వచ్చావ్ - ఏలేవాడా ఏలా వచ్చావ్
నిలుచుచోటు విడి ఏది తలచుకొని
అడవులలోన ఊడిపడ్డావ్॥
బాంధవు మీద కోపమో లేక
పనులు సాగకున మోహమూ
మదిని వీడని దాహమూ
మది దోచెడు అందాల వేసమా।
నా జోమోరిగి నిన్ను నమ్ముకోమా - నమ్మి నిలుతునంచు ఎన్నుకోమా
యీ కోనను చితనెల వోపగేనూ మా
కూటాన చేరివుండ కోరుకోమా॥

పాట 3 — పాడినవారు : ఘంటసాల, వైదేహి

ఓ లలనా ఎన్ని వేసములున్నా పల్కులెన్ని పల్కినా
కథ దాగదు వో కన్నుల ॥ఓ॥
పౌరుషాలు సమరవేషం ఎందుపోయెనే
మాట బిరుసు చేతిబలిమి ఎందుదాగెనే

లేగులాబీ చెక్కిలిపై చెల్వుమీరెనే
ప్రియకాంతుగనే సంబరమే హృదయమెంచునే
చూడచూడ వేడుకైన సొగసు కులుకునే
తొంగిచూచు పిల్లనగవు ఎటుల దాగునే ॥ఓ లలనా॥

పాట 4 పాడినవారు : పామర్తి

స్కందా మాపాలి దొరా కానుకలనూ పూనీ
కొల్చెమూ మాకూ సేమం కూరుచుమయ్యా
చక్కని వడివేలనికీ చక్కెర కావడి గట్టి
మక్కువమీర గజ్జెగట్టి ఆడతామ్
నలుదిక్కుల జనం ఇందేవచ్చి కూడినామ్
మునిజనముల మొనగాడా విద్దెలు తెలుపువాడా
భక్తిని వచ్చి ముక్తినియిచ్చు చల్లని స్వామివయ్యా...ఓ...
మాయకురంగివెంట చేరీ ఎఱకపల్లె
వల్లీ గెలిచి మనం గొంటివే - శూర వైరిగణచి పేరుగంటివే - వి
జ్ఞాన జలధియగు తండ్రీ మురియగను ముద్దూ
ముచ్చటలూర నుంటివే - వగతీర వేలుపమ్మో, భైరవా - దేవా॥

పాట 5 పాడినవారు : ఎం. సత్యం, స్వర్ణలత

ఊసులొక్కటే ఓ చెలికా - ఆశలొక్కటే రా చెలియా
కంటకనినాము వెంటపడినాము- జంటవిడువక తిరిగినాము ॥ఊసు॥
కళ్ళుమూసే గారడిమందు ఒళ్ళుమరచే సోలుమందు
తిండి నీళ్ళుకూడా అడగనీక ఆడజేయు మత్తుమందు
పోయినదేమో పోనిమ్మి యిక ప్రణయపాఠం శోధించుదాం
కీచులాట ముగియపెట్టి కుదురుమీర బ్రతుకుదాం॥
అయినపోనీ చాలు కొంచెం శాంతిపూని వుందాం
నన్ను పరిణయమాడ తలచుకొన్న మెడకు తాళిగట్టాలి
చూడ కన్నులున్న నాదు పరువం రావె పజ్జకు
తేనే తేనే తేనే - వచ్చానే
త్వరపడక తాళికట్టుత వేరే చింతనలన్నీ మానె
మాత్రయునూ - తేనెయూ
ఒక్కటైతే కలపుల బ్రతుకు పసందో పసందు......
అది మారని చెలీ చెప్మి జతైనా

ఝుం ఝుంగా మనియేటి విందో విందో
పసందో పసందో - విందో విందో॥

పాట 6 పాడినవారు : ఘంటసాల, లీల

కనువిందు కలిగించు పరువం - అది
కథల్లి తెల్పునా ఒయ్యారి మురిపం॥
కథల్లి తెల్పుగా పొంగారు రూపం
అందాలు వెలవోయు చిరునవ్వు చందం
అదియేల కురిసేను పరిహాస అమృతమ్
విరిబాల రాగాల చిరుగాలి సోకె
విరహాలు విడిపోగ కలిశాము మనము
గుణముల కూరిమి కలుగు పూబోణీ
చెలిగా తలంచగా నా వాసిమీర
ఆమని కోయిలనై మురిపాలు కంటీ
ప్రాణేశు సేవలతో పరవశం కంటీ
వెలుగును యీ లోకం ఒక్కటే వర్ణం
ఎడలేని భావనే విజయైక చిహ్నం ॥ఓ॥

పాట 7 పాడినవారు : ఎస్. గోవిందరాజన్

నీతినే గట్టిగా నమ్మాలి - చేతలే సూటిగా వుండాలి
చింతనచేయూ పూనేవా నేరవిచారణ చేసేవా
నిలుపు పరువు ప్రజలోన నిజము మీకే తెలిసేనా॥
కాంతినీ నీరంటూ మృగజాలం నమ్ముకొను
కాయంటు వెలుంగునెంచి దూకి మిడత మసియగును
సహజము ప్రాణులకూ యీ రకపు చాపలము
ఐననూ మనుజునిలో వుండయ్యా బహుతెలివి॥
సందర్భ క్రోధాలా సందేహం వూహిస్తాం
చెడుచేసే స్నేహాలుంటే మనసూ మారీ చెడుట నిజం
వంచన చేయకుమా వంచకుల జంట విడు
మానేనూ మధుమైకం తనుతానే నిన్ను విడూ
మారేనూ మతిభ్రమలూ సంసారం చక్కబడు॥

—: శుభం :—

-: తారాగణం :-

**పుష్పలత, పండరీబాయి, లలిత, రాజకుమారి**

**ఆనందన్, ఎ. ఆర్. రాధ, దేవర్, రాజగోపాల్**

నేపథ్య గాయకులు :

**ఘంటసాల, మాధవపెద్ది, గోవిందరాజన్, పామర్తి,**

**లీల, స్వర్ణలత, జానకి, వైదేహి.**

సంగీతం :
**పామర్తి**

కథ :
**ఆరూర్ దాస్**

: మాటలు - పాటలు :

**సముద్రాల (జూనియర్ & సీనియర్)**

★

—: సాంకేతికవర్గం :—

| | | |
|---|---|---|
| ఫోటోగ్రఫీ | ... | సి. వి. మూర్తి |
| ఆర్టు | ... | రాఘవన్ |
| సౌండ్ | ... | ఏ. టి. నారాయణ B. S C. |
| పబ్లిసిటీ | ... | కె. రామదాసు |
| ప్రాసెసింగ్ | ... | విజయా లేబొరేటరీస్ |
| స్టిల్సు | ... | నాగరాజారావు |
| ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ | ... | కె. రాధాకృష్ణ |
| ప్రొడక్షన్ ఇన్‌ఛార్జి | ... | ఎస్. పాండురంగారావు |
| ఎడిటింగ్ | ... | ఆర్. హనుమంతరావు |
| అసిస్టెంట్ డైరెక్టర్ | ... | జి. హరిబాల ప్రసాద్ |

దర్శకత్వం :
ఎమ్. ఏ. తిరుముగమ్

నిర్మాత :
యు. విశ్వేశ్వరరావు, B, Sc.,

శ్రీ [illegible] ప్రెస్, విజయవాడ-3